## స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ ఐఎయస్‌ను

# ఘనంగా సత్కరించిన ఎండి.రజాక్

**శామ్, ఫిబ్రవరి27(కెరటం ప్రతినిధి)**

గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సునీల్ శర్మ ఐఎఎస్ సోమవారం రోజున సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలోని సోలార్ పవర్ ప్లాంట్, జీకే ఓసి, జీకే ఓసి ఈకో పార్క్, పివికే 5 ఇంక్లైన్‌ను సందర్శించారు. వారిని డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్, డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ సాదరంగా ఆహ్వానించి ఏరియాను చూపించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఉపాధ్యక్షులు రజాక్ ఆధ్వర్యంలో సునీల్ శర్మని పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. సునీల్ శర్మ రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుకొని ఉన్నతి స్థాయికి ఎదిగారు. వారి తండ్రి సింగరేణి సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో పనిచేశారు. ఈ సందర్భంగా సునీల్ శర్మ సెయింట్ జోసెఫ్ పాఠశాలను కుటుంబ సమేతంగా సందర్శించి ఆనాటి జ్ఞాపకాలు



నెమరేసుకున్నారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి బాటలో నడుస్తుందని సంస్థ అభివృ ద్ధికి తన వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డైరెక్టర్ ఆపరే షన్ శ్రీనివాస్, డైరెక్టర్ ఈ అండ్ ఎం శ్రీసత్యనా రాయణ ఏరియా జిఎం శ్రీ జక్కం రమేష్ ,టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం, ఎస్ వో టు జిఎం శ్రీరమేష్, డిజీఎం పర్సనల్ సమ్యూల్ సుధాకర్, డిజీయం సేఫ్టీ జ్ఞాన సుందరం, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఫిట్ సెక్రెటరీ చెరిపల్లి నాగరాజు, ఇంకా ఇతర ఏరియా అధికారులు టీబీజీకేసి నాయకులు పాల్గొన్నారు.

---

## సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌తో

# ఎన్నో మరపురాని అనుభూతులు

- విద్యా, వినయం, క్రీడా, ఇంగ్లీష్ భాషపై పట్టు నేర్పించింది
- గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సునీల్ శర్మ ఐఎఎస్
- సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌ను సందర్శించిన పాఠశాల పూర్వ విద్యార్థి సునీల్ శర్మ ఐఎఎస్
- స్కూల్ యాజమాన్యం, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




**శామ్, ఫిబ్రవరి27(కెరటం ప్రతినిధి)**

సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌తో ఎన్నో మరపురాని అనుభూతులు ఇచ్చిందని, ఈ పాఠశాల విద్యా, వినయం, క్రీడా, ఇంగ్లీష్ భాషపై పట్టు నేర్పించిందని గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సునీల్ శర్మ ఐఎఎస్ అన్నారు. చుంచుపల్లి మండలంలోని దన్‌బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పూర్వ విద్యార్థి(1979), గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సునీల్ శర్మ ఐఎఎస్ స్కూల్‌కి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం సునీల్ శర్మ మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ తనకు విద్యా, వినయం, క్రీడా, ఇంగ్లీష్ భాషపై పట్టు నేర్పించిందని అయినా వ్యక్తపరిచారు. ఈ అవకాశాన్ని కల్పించిన స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరి 26 ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయిలో ఈత పోటీలలో చత్రపతి 7బి మూడు బంగారు పతకాలు, శ్రీ గాయత్రి 6బి మూడు బంగారు పతకాలు సాధించారు. వీరికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మెడల్స్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ ఎన్.వి.కే శ్రీనివాస్, ఆర్ అండ్ డి జీఎం సుభాని, కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్, డీవైజీఎంలు జ్ఞాన సుందరం, సామ్యూల్ సుధాకర్, గౌతమ్ పారేకర్ పూర్వ విద్యార్థి(1969), స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ వివి జోష్, బ్రదర్ జోసఫ్




,పూర్వ విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






---

## వైద్య విద్యార్థి ప్రీతి మరణం బాధాకరం

### ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఫిబ్రవరి27(కెరటం ప్రతినిధి)**



పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి మరణం అత్యంత బాధాకరమని టీపీ సీసీ సభ్యులు నాగా సీతారాములు ఆవే దన వ్యక్తం చేశారు. ప్రీతి మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని మృ త్యువుతో పోరాడి తుదిశ్వాస విడి చిన డాక్టర్ ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ తరుపున భగవం తుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. ఆమె కుటుంబా నికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక డాక్టర్ ప్రీతి బలవన్మరణానికి పాల్పడ్డటం, అనంతరం చోటు చేసుకున్న పరిస్థితులు ప్రీతి కుటుంబ సభ్యుల మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవించిందన్నారు. తమ బిడ్డను సైఫ్ వేధిస్తూ, కించపరుస్తూ ఉన్నాడని తల్లితండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం బాధ్యులపై సరైన రీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు అరికట్టడంపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభించాలన్నారు. సీనియర్ విద్యార్థుల ఆలోచన ధోరణి మారాలని సూచించారు. కొత్తగా కాలేజీలోకి అడుగుపెట్టిన వారిని స్నేహపూర్వకంగా అక్కున చేర్చుకుని తమ కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని యువతకు టీపీసీసీ నాగా సీతారాములు హితవు పలికారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే వైద్య విద్యార్థి ప్రీతి మరణం

### పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

**శామ్, ఫిబ్రవరి27(కెరటం ప్రతినిధి)**



మృత్యువుతో పోరాడి వైద్య విద్యార్థిని ప్రీతి తుది శ్వాస విడవటం అత్యంత బాధాకరమని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు అయినా సోమ వారం మాట్లాడుతూ ర్యాగింగ్ నిరో ధిక చట్టాలను పటిష్టంగా అమలు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకతీయ మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థిపై ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు ఇటువంటి సంఘటనలు ఏక్క డ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభు త్వ నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయని అన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ వేముల భారతి**

**శామ్, ఫిబ్రవరి27(కెరటం ప్రతినిధి)**



సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక, తెలంగాణ రాష్ట్రం కెఎంసీ కాలేజ్‌కు చెందిన గిరిజన వైద్య విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధకరమని, నిందితుడిని కఠి నంగా శిక్షించడమే సరైన న్యాయమని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర నాయకు రాలు డాక్టర్ వేముల భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొస్తున్నా కూడా వాటిని అమలు పరచడంలో విఫలమ వడం వలన ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడం ప్రభుత్వాల మీదనే కాకుండా, సమ సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని తెలిపారు. ఆమె చావుకు కారణం అయిన వ్యక్తులు ఎంతటి వారైనా వారికి కఠిన శిక్ష పడేలా చేయాలనీ, అంతేకాకుండా ప్రీతి ఘట నను హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టి నిందితుడికి కఠినమైన శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ వేముల భారతి డిమాండ్ చేశారు.